సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News
Channel

సంపుటి : 02 | సంచిక : 26 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం | 06.05.2025



## స్థానిక సంస్థల్లో సత్తాచాటాలి

- పాలకుర్తిలో కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం
- పాల్గొన్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, వివిధ జిల్లాల డీసీసీ అధ్యక్షులు
- పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన నేతలు

3 లో



## దీక్ష విరమణ

- అండర్ పాస్ బ్రిడ్జి కోసం 101 రోజుల పాటు సీపీఎం ఆందోళన
- ఎట్టకేలకు స్పందించిన అధికారులు

3 లో

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

భూ భారతి పైలెట్ గ్రామాలను పరిశీలించిన జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



2 లో

wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

General News



# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- ఆధారాలతో దరఖాస్తు సమర్పించండి
- సమస్యల పరిష్కారానికి సహకరించండి
- కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** భూభారతి చట్టం అమలు నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన సందర్భంగా.. మండలంలోని విశ్వనాథపురం, కొత్తపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి.. సదరు దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న రెవెన్యూ అధికారులకు సదస్సుల నిర్వహణ తీరుపై కలెక్టర్ పలు సూచనలు ఇచ్చారు. దరఖాస్తుదారులు తమ సమస్యలను తెలపడంతో పాటు వాటికి సంబంధించిన ఆధారాలను కూడా దరఖాస్తుతో సమర్పిస్తే.. ఆ సమస్య లు సత్వరంగా పరిష్కరించేందుకు సులుభమవుతుందన్నారు. అనంతరం ఘనపూర్,విశ్వనాథపురం



లో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. తేమ శాతం రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. ఒపీఎంఎస్ లో కూడా ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్ ,ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రిటైర్డ్ ప్రొఫెసర్ రామారెడ్డి కన్నుమూత

- నివాళులర్పించిన జనగామ ఎమ్మెల్యే పల్లా

**ఘట్కేసర్, మన చౌరాస్తా :**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గురువర్యులు, ఫిజిక్స్ విభాగానికి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్, అనురాగ్ యూనివర్సిటీ అభివృద్ధికి కీలకంగా సేవలందించిన కే.రామారెడ్డి అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. సోమవారం రామారెడ్డి పార్థివదేహాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ.. తాను ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువుకున్నప్పుడు రామారెడ్డి ఓ ఆదర్శ వంతమైన గురువుగా నిలిచారాని పేర్కొన్నారు. ఆయన అనురాగ్ విద్యా సంస్థల అభివృద్ధికి నిరంతరం సందే



శాలను అందించారని గుర్తుచేసుకున్నారు. ఆయన విద్యారంగానికి చేసిన సేవలు తరత రాలకూ మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర వహించారన్నారు.



# దళిత యువకుడిపై దాడి హేయమైన చర్య

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండలం వేచరేణి ఎల్లదాస్ నగర్ లో బేడ బుడిగ జంగాల కులానికి చెందిన దళిత యువకుడు ఉబిది అజయ్ పై మతోన్మాద గుండాలు చేసిన దాడి ఘటనను సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తీవ్రంగా ఖండించారు. సోమవారం చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో దళిత యువకుడిని, అతని తల్లిని సిపిఐ బృందం పరామర్శించింది. అనంతరం అజయ్ పై దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో అంగడి బజారు ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత యువకుడిపై జరిగిన దాడి హేయమైన చర్య అని ఈ దాడికి కారణమైన వీహెచ్ పి, ఆర్ఎస్ఎస్, బజరంగ్‌దళ్ , బిజెపి నాయకులను అరెస్టు చేసి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు హత్యా యత్నం, పౌర హక్కుల భంగం పలు సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన విషయంలో బిజెపి పెద్దలు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ రఘునందన్ రావు లు కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారనే అనుమానం ఉన్నదని ఆరోపించారు. ఎక్కడో ఉత్తర ప్రదేశ్ లో జరిగే ఈ మారణకాండ తెలంగాణలోని సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలంలో జరగడం చాలా దురదృష్టకరమని ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసులు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నరసింహ చారి, గోమరపు నర్సయ్య, ఎగుర్ల ఎల్లయ్య, నీలకంఠం బాపురాజు, నంగి సత్తయ్య, సిరిగిరి రాజు, పల్లా సీతారామయ్య, ముద్దల యాదయ్య, చింతల నర్సింహులు, యాదవ్వ, ఇస్తారి, లచ్చయ్య, రాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైభవంగా సీతా జన్మోత్సవ వేడుకలు

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి విభాగం ఆధ్వర్యంలో సోమవారం శ్రీసీతా జన్మోత్సవ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణలతో సీతాదేవి విగ్రహానికి విశేష ఆరాధనలు జరిపారు. అనంతరం మహిళలు అందరు కలిసి మహా నీరాజనం పట్టారు. అనంతరం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ సీతాదేవి జన్మకారణాన్ని, నిర్వహించిన ధర్మ సంస్థాపన కార్యాలను, సీతామాత జీవించి సమాజానికి బోధించిన గృహస్థ మహిళా ధర్మాలను, నేటి కాల పరిస్థితుల లో మహిళలు, యువతులు సీతాదేవిని ఆదర్శంగా తీసుకోవలసిన సూత్రాలను బోధించారు. ఈ కార్యక్రమంలో యెలసాని నాగమణి, గజ్జెల అలివేలు, జక్కి జ్యోతి, కందాడి వరలక్ష్మి, పాశం విమలారాణి, మేకల శ్రీవాణి, కవిత, పక్కీరు దీప్తి, సుజాత, రత్నమ్మ, రజిత, శైలజ, సుజాత, సత్యలక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి, భార్గవి, రాములమ్మ, ఉమారాణి, సత్తమ్మ, విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఉల్లెంగుల రాజు, చిలువేరు హర్షవర్ధన్, యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, కందాడి యాదగిరి, చక్రాల పోచన్న, సిద్దిమల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Local News



# స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ సత్తాచాటాలి

## పాలకుర్తిలో కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం



**పాలకుర్తి, మన చౌరాస్తా :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తాచాటాలని పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలకు పిలపునిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బృందావనం గార్డెన్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణ సన్నాహక విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా వరంగల్, జనగామ, మహబూబాబాద్ జిల్లాల నుంచి కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై సమీక్ష జరిపి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయాన్ని సాధించేందుకు మార్గదర్శకత్వం ఇవ్వడమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించారు. ఎంపీ కడియం కావ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి, జిల్లాల అబ్జర్వర్లు అమర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బైకినీ లింగం యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు తామంతా కలిసికట్టుగా పని చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తకు న్యాయం తప్పక దక్కుతుందన్నారు. కాంగ్రెస్ మరింత బలోపేతం కోసం కార్యకర్తలు వివిధగా కృషి చేయాలని ముఖ్య నేతలు అభిప్రాయపడ్డారు. అంతకుముందు సోమేశ్వరాలయంలో నాయకులు పూజలు నిర్వహించారు.





# అండర్ పాస్ బ్రిడ్జి కోసం సీపీఎం ధర్నా

**జనగామ, మన చౌరాస్తా :** హైదరాబాద్ రోడ్డు నుంచి పసరమడ్ల స్టేజీ వరకు నిర్మిస్తున్న ఎన్‌హెచ్ఐ 160/b బైపాస్ రోడ్డుపై మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సీపీఎం ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటం రోజురోజుకూ ఉధృతమతోంది. పోరాటంలో భాగంగా 101 రోజైన సోమవారం దీక్షా శిబరం వద్ద ధర్నాకు దిగారు. దీంతో ఎట్టకేలకు స్పందించిన ఆర్డీవో గోపీరాం, ఎన్‌హెచ్ఐ డీఈ రాజారాం, జనగామ సిఐ దామోదర్ రెడ్డి దీక్షా శిబిరం వద్ద ఉన్న నాయకులతో మాట్లాడి అండర్ పాస్ బ్రిడ్జికి నిర్మాణానికి సహకరించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకత్వం అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ అండర్ పాస్ బ్రిడ్జికి సహకరించాలని జనగామ జిల్లాలో ఉన్న అన్ని అఖిలపక్ష పార్టీలను ప్రజాసంఘాలను కోరడంతో పాటు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కూడా కోరినట్టు తెలిపారు. కలక్టర్ కలెక్టర్ రిజ్వాన్ బాషా కూడా వినతి పత్రం ఇచ్చినట్టు చెప్పారు. తమ పోరాటాన్ని సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.అహల్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు అజారుద్దీన్, వెంకట మల్లయ్య, లలిత, ప్రశాంత్, శ్రీకాంత్, అంజమ్మ. మిత్య నాయక్, సురేష్‌నాయక్, సుమ, మల్లేష్, మహేందర్, రజిత, వెంకటేష్, సంపత్, హరీష్, సుగుణ, స్వప్న, మల్లిక, రజిత, ఎల్లమ్మ, ఉప్పలయ్య, పరమేశ్వరి, లక్ష్మి, పారిజాతం, శివ, భాస్కర్, సారమ్మ పాల్గొన్నారు.



# మతోన్మాదుల ఆగడాలను వెంటనే అరికట్టాలి

- సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

చేర్యాల, మన చౌరాస్తా : చేర్యాల మండలం వేచరేణి గ్రామపంచాయతీ ఎలదాస్ నగర్ కాలనీకి చెందిన బేడ బుడిగ జంగం దళిత యువకుడిని బీజేపీ మతోన్మాద ఆర్ఎస్ఎస్, హిందుత్వ బజరంగ్ దళ్ ముసుగులో ఉన్న ఉన్మాదులు మానవత్వాన్ని మరిచి విచక్షణ రాహిత్యంగా దాడికి పాల్పడిన దానిని సీపీఎం తీవ్రంగా ఖండిస్తున్నదని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తించిన ఈ దుండగుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మూకుమ్మడి, దాడి, పథకం ప్రకారం ఉద్దేశపూరితంగా చేసిన నేరం కింద తగు సెక్షన్లతో కేసులను నమోదు చేసి దోషులను రిమాండ్ చేసి జైలుకు పంపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఈ దాడి ఘటన స్థలానికి సీపీఎం బృందం వెళ్లి పరిశీలించి బాధితునితో మాట్లాడి అతని కుటుంబాన్ని, అతని పరిస్థితిని తెలుసుకొని ఎలదాసు నగర్ బేడ బుడిగ జంగం కులస్తుల తో మాట్లాడి బాధితుడైన ఊబిది అజయ్ కుమార్ కు అతని దీన పరిస్థితిని గమనించి అతనికి ధైర్యం చెప్పి వస్త్రాలను (డ్రెస్సు)ను సిపిఎం పార్టీ చేర్యాల మండల కమిటీ అందించారు. అనంతరం ఏలదాస్ నగర్ నుండి చేర్యాల అంబేద్కర్ సెంటర్ వరకు పార్టీ నాయకులు కార్యకర్తలు బైకు ర్యాలీని చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనేక రాష్ట్రాలలో మైనార్టీ ప్రజల మీద, దళితులపైన, అర్ధరహితమైన దాడులు నిర్వహిస్తూ ప్రజలను రెచ్చగొట్టి మతకల్లోలాలను సృష్టించి అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని బిజెపి అనుబంధ ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ లాంటి సంస్థల ఉద్దేశపూర్వకంగా ఒక పథకం ప్రకారం హిందూ, ముస్లిం మైనార్టీలు, దళితులు అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ప్రజలలో మానవత్వాన్ని మరిచి హింసకు, దాడులకు పాల్పడుతున్న దానిలో భాగంగా చేర్యాల ప్రాంతంలో జరిగిన ఘటన నే ఇందుకు నిదర్శనం అని ఒక దళితుడైన నిస్సహాయ అమాయకుడిని పావుగా ఎంచుకొని భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్ అని నినాదాలు చేస్తూ ఆ యువకుడ్ని తాళ్లతో కట్టేసి చితకబాది బట్టలూడదీసి నగ్నంగా ప్రదర్శన చేయించడం దుర్మార్గమైన చర్య అని దీనిని మేధావులు ప్రగతిశీల వాదులు ఖండించాలని పిలుపునివ్వడం జరిగింది. చేర్యాల ప్రాంతం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, సమ సమాజ స్థాపన కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట యోధుల గన్నటువంటి గడ్డయని ఈ ప్రాంతంలో ఇలాంటి ఘటనలకు పాల్పడిన దుండగులను దోషులుగా చూడాలని వీరిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, దాడి కి సంబంధించిన కేసులు నమోదు చేసి జైల్లోకి తోలాలని అలా కఠినతరమైన సెక్షన్లు నమోదు చేయకుండా అధికారులు ఈ ఘటనను మామూలుగా చూడడం రిమాండ్ చేసి జైలుకు పంపకుండా వెంటనే ఈ దుండగులకు బెయిల్ మంజూరు చేయడం సరి అయింది కాదని ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు పునరాలోచన చేయాలని తిరిగి ఇలాంటి ఘటనలు తలెత్తకుండా చూడాలని డిమాండ్ చేశార. లేనిపక్షంలో ఈ ప్రాంత ప్రజాస్వామ్యవాదులు దళితుల, మైనార్టీ ప్రజల వారి హక్కులను హరించే ఈ ఉన్మాదుల ఆటలు సాగకుండా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, అమ్ముల బాల నరసయ్య, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, తాడూరి ప్రశాంత్, అత్తిని శారద చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, దూల్మిట పార్టీ మండల కార్యదర్శి పోరెడ్డి రాజు, సిపిఎం నాయకులు పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, ఎర్రబోసు అశోక్, తేలు ఇస్తారీ,రాళ్ల బండి భాస్కర్, తాడూరి మల్లేశం, చందు, తాడూరి నర్సింలు,ఆముదాల రంజిత్ రెడ్డి, తాడూరి భరత్ పాల్గొన్నారు.




# ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చాలి

- **ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు యువరాజు**
- **అమరవీరుల స్తూపం వద్దకు చేరిన ఆత్మ గౌరవ పాదయాత్ర**




**వరంగల్, మన చౌరాస్తా :** రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్న కులం ముదిరాజ్ కులమని, కాని రిజర్వేషన్ ఫలాలు, రాజ్యాధికారం అందడంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దారం యువరాజ్ ముదిరాజ్ అన్నారు. 15 రోజుల కింద మేడారం సమక్క - సారలమ్మల ఆశీర్వాదంతో ప్రారంభమైన యాత్ర.. దిగ్విజయంగా సాగుతోంది. పాదయాత్ర మేడారం నుంచి ములుగు, నల్లబెల్లి, నర్సంపేట మీదుగా వరంగల్ కు చేరుకుంది. మండుటెండలను సైతం లెక్క చేయకుండా.. అలుపెరగక ముందుకుసాగాడు. ఆదివారం రాత్రి దారం ముదిరాజ్ యువరాజ్ భద్రకాళి అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి.. అక్కడి నుంచి అమర వీరుల స్తూపం వరకూ ర్యాలీ తీశారు. అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ముదిరాజ్ ల ఆత్మగౌరవం కోసం పాదయాత్ర చేపట్టానన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న రాజకీయాల్లో తగిన ప్రాధాన్యత దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు ముదిరాజ్ కులస్తులను కేవలం ఓటర్లుగా మాత్రమే చూస్తున్నారని, అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా మేమెంతో.. మాకంతా రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వకపోతే.. పార్టీలకు బుద్ధిచెబుతామని పేర్కొన్నారు. ముదిరాజ్ లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కేటాయించాలన్నారు. ముదిరాజ్ కార్పొరేషన్ కే ఏడాదికి రూ.1000 కోట్లు కేటాయించాలని, 75 శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల మీద దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికలలో ముదిరాజ్ లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముదిరాజ్ లకు టికెట్స్ కేటాయించాలన్నారు. 50ఏళ్లు నిండిన ప్రతి ఒక్క ముదిరాజ్ పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 18 ఏళ్లు నిండి ప్రతి ముదిరాజ్ యువకుడికి చెరువు శిఖంతో సంబంధం లేకుండా సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాదయాత్రకు ప్రతి గ్రామంలో ముదిరాజ్ బంధువులు ఆత్మీయ స్వాగతం పలికారని, తన పాదయాత్ర సహకరించిన ముదిరాజ్ కుల పెద్దలకు, ముదిరాజ్ లకు రుణపడి ఉంటానని చెప్పారు.



# ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ, మన చౌరాస్తా :** ప్రజావాణికి వచ్చిన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 60 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగిన చర్యలకు సూచనలు చేశారు. వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓ గోపీరాం, డీఆర్‌డీఓ వసంత, డీపీవో స్వరూప, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ధర్మకంచ జడ్పీ స్కూల్ విద్యార్థులకు సన్మానం

**జనగామ, మన చౌరాస్తా :** ధర్మకంచ జెడ్పి బాలుర హైస్కూల్లో 2024 - 25 పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 575 మార్కులతో ర్యాంకు సాధించిన అవదూత దీక్షితతో పాటు ఆమె విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేడ శ్రీనివాస్ మాట్లాడుతూ స్కూల్ నుంచి మొత్తం 53 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 52 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడంతో పాటు ఇందులో 500 మార్కులు పైగా 12 మంది విద్యార్థులు తెచ్చుకోవడం సంతోషకరం అన్నారు. విద్యార్థులు రాబోయే రోజుల్లో రాణించేందుకు తల్లిదండ్రులు, టీచర్లు



సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో 13వ వార్డ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిద్దెపాక స్టాలిన్, ఉపాధ్యాయులు నరేందర్ గౌడ్, ఉపేందర్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ యాస్మిన్ సుల్తానా, కాంగ్రెస్ నాయకులు వంగపల్లి శ్యామ్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు తిప్పారపు విజయ్, గొర్రె ఉమేష్ , తోట జాన్, కందుల రవి , చింతల సాయి , దుస్సా నరేష్, ఎనగందుల భిక్షపతి, బొంకూరి రాకేష్, జాలిగం శివ, కరుణాకర్, ఎర్ర పరమేష్, కందుల నరేష్, పులి శ్రావణ్, పల్లె శ్రీనాథ్ పాల్గొన్నారు.




